విశాలాంధ్ర
గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

పేపర్ మిల్లు యాజమాన్యం నిరంకుశ వైఖరికి వ్యతిరేకంగా

నిరాహార దీక్షలు ప్రారంభం

- యాజమాన్యం దిగివచ్చే వరకు పోరాటం ఆగదు
- ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు తాటిపాక మధు
- కార్మికుల ఉద్యమానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : చట్ట వ్యతిరేక నిరంకుశ పద్ధతులకు పాల్పడుతున్న రాజమండ్రి పేపర్ మిల్లు యాజమాన్యం గత కొన్ని ఏళ్లుగా చేపడుతున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా బుధవారం గేట్ ఎదురుగా నిరవధిక నిరాహార దీక్షలు ప్రారంభమయ్యాయి. ఈ

శిబిరానికి మద్దతుగా ఏఐటీయూసీ, సీపీఐ నాయకులు తాటిపాక మధు, కుండ్రపు రాంబాబు, వీ కొండలరావు, జీపీ రామారావు, భద్ర రావు, కే రామకృష్ణ సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలోనే ఎన్నడూ జరగని కలెక్షన్ల పరంపర టు యాజమాన్యం సాగిస్తున్నారని అన్నారు. ఒక కార్మిక నాయకుడు కార్మిక హక్కుల్ని చట్టాలను యాజమాన్యానికి తాకట్టు పెడుతున్నారని అన్నారు. జేసీఎల్, డిసిఎల్ స్థాయి అధికారులు యాజమాన్యానికి కొమ్ము కాస్తున్నారని పేర్కొన్నారు. కార్మికులు చేసే ఉద్యమానికి సీపీఐ, ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందన్నారు. ఏఐటీయూసీ జిల్లా కన్వీనర్ కుండ్రపు రాంబాబు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వారిని గుర్తించకుండా పరంపర 2 పేరుతో బయట వ్యక్తులకు ఉద్యోగాలు అమ్మడం సమ్మతం కాదని ఆయన విమర్శించారు. అన్ని కార్మిక సంఘాలతో చర్చించకుండా యాజమాన్యం మొండిగా వెళుతోందని తెలిపారు. దీనివల్ల కార్మికుల్లో మానసిక స్థైరం దెబ్బతిందని, మూడు సంవత్సరాలుగా ఎన్నికలు కూడా జరగలేదని, అగ్రిమెంట్ చేయలేదని ఆయన విమర్శించారు. కార్మికులుచేసే పోరాటానికి ఏఐటీయూసీ పూర్తి అండదండలు ఉంటుందని తెలిపారు.

ప్రజా సమస్యలను దూరం చేయడమే మా ధ్యేయం

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలను దూరం చేయడమే తెలుగుదేశం పార్టీ ధ్యేయమని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని శ్రీనివాస్ అన్నారు. స్థానిక 50వ డివిజన్

సుబ్రహ్మణ్యం నగర్లో జరుగుతున్న డ్రైనేజీ అభివృద్ధి పనులు, పార్కును తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన కుమార్, స్థానిక టీడీపీ నాయకులు మరుకుర్తి రవి యాదవ్ తదితరులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవాని మాట్లాడుతూ నగర పాలక సంస్థ గత పాలక మండలి తీర్మానం చేయగా ఇప్పటికి డ్రైనేజీ నిర్మాణం జరుగుతోందన్నారు. డివిజన్లో ఇంకా మిగిలిన ప్రాంతాల్లో కూడా చేపట్టాల్సిన అభివృద్ధి పనులను త్వరితగతిన చేపట్టాలని నగర పాలక సంస్థ అధికారులకు సూచించారు. రాజమండ్రి పార్లమెంట్ తెలుగు యువత ఉపాధ్యక్షులు చింతపల్లి నాని, స్థానిక టీడీపీ నాయకులు ఆనేం చిన్ని, షేక్ మదీనా సాహెబ్, స్థానిక యువకులు, మహిళలు ఎమ్మెల్యే భవాని వారి వెంట ఉన్నారు.

ప్రజల అవస్థలు పట్టించుకోరా?

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : పారిశుధ్యం బాగోలేదు...డ్రైనేజీ సమస్య ప్రధానంగా ఈ ప్రాంతంలో కనిపిస్తోంది..కుళాయిలు లేవు, చెత్త తీయరు, కాలువలు ఉన్న చోట పూడిక తీయరు..ఇదేమి పనితీరు.. మరీ ఇంత నిర్లక్ష్యమా..పైపెచ్చు చిన్న పిల్లాడికి చెప్పినట్టు కథలు చెబుతారేంటి అంటూ నగర పాలక సిబ్బంది, అధికారులపై వైఎస్సార్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్,

రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ సీరియస్ అయ్యారు. 'గుడ్ మార్నింగ్ రాజమండ్రి' కార్యక్రమంలో భాగంగా బుధవారం నగరంలోని 41వ వార్డు కోటి లింగాల ఘాట్ ఏరియాలో ఎంపీ భరత్ పర్యటించారు. నగర పాలక సంస్థ ఎంహెచ్వో, వాటర్ వర్క్స్, ఇంజనీరింగ్, శానిటరీ విభాగాల అధికారులతో కలిసి ఆ వార్డులో పర్యటించారు. సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని పలువురు వృద్ధులు, మహిళలను అడిగి తెలుసుకున్నారు. కోటిలింగాల ఘాట్ 41వ వార్డులో ప్రధానంగా కుళాయిలు, నీటి సమస్య పైనే ఎక్కువ మంది ఎంపీ భరత్ కు విన్నవించారు. అంగన్వాడీ కేంద్రాలను ఎంపీ భరత్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి,పాలిక శ్రీను, వెంకట్ నాథ్, ఆర్ శ్రీధర్, ఎంహెచ్వో వినూత్న తదితర మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

రోడ్ సేఫ్టీ వారోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర - అమలాపురం : రోడ్ సేఫ్టీ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రాంతీయ అధ్యక్షులు అరిగెల వెంకట రామారావు అధ్యక్షతన ఈనెల 11వ తేదీ నుండి 17వ తేదీ వరకు రోడ్డు సేఫ్టీ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం

స్థానిక కలెక్టరేట్లో రోడ్ సేఫ్టీ వారోత్సవాలను డిఆర్ఓ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు వలన మానవ వనరులను కోల్పోవడం జరుగుతుందని, రోడ్డు ప్రమాదాల్లో వికలాంగులవడం వలన కుటుంబాలు ఆర్థికంగా నష్టపోతున్నాయని తెలిపారు. రోడ్ రవాణాశాఖ, పోలీస్, మెడికల్ అండ్ హెల్త్, ఆర్ అండ్ బి, మున్సిపల్, అధికారులు, ఎన్జీఓలు, వివిధ శాఖల సమన్వయంతో ఈ కార్యక్రమం ఈనెల 17వ తేదీ వరకు జరుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో దూరి రాజేష్, బిఎస్ మూర్తి, అరి గెల తేజా వెంకటేష్, దేవాదుల సూర్యనారాయణ మూర్తి, గుద్దటి రాంబాబు, నల్లా ఫణీంద్ర, భీమశంకరం, తదితరులు పాల్గొన్నారు.

సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధిగా రాము

విశాలాంధ్ర - అంబాజీపేట : తెలుగుదేశం పార్టీ అమలాపురం పార్లమెంట్ సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధిగా మాచవరం గ్రామం కొర్లపాటివారిపాలెం నకు చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రవణం శ్రీరాములు (రాము)ను నియమించారు. మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు డి. శ్రీను రాజు, గుడాల ఫణి ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా రవణం రాముకు మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలిపారు.

అభివృద్ధి కమిటీ సమావేశం

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా అంగర గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధి కమిటీ సమావేశం స్థానిక ఎంపీపీ మేడిశెట్టి సత్యవేణి దుర్గారావు అధ్యక్షతన జరిగింది. సమవేశంలో హాస్పిటల్లో మౌలిక వసతుల పై సమీక్ష నిర్వహించారు. ల్యాబ్ రూమ్ ఆధునీకరణ, పరికరాలు కొనుగోలు, ఆర్ఓ ప్లాంట్, త్రాగు నీటి సరఫరా పైప్ లైన్, సెప్టిక్

ట్యాంక్ నిర్మాణం, వంటి పలు అభివృద్ధి పనులకు హాస్పిటల్ కమిటీ సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేశారు. ఆస్పత్రిలో అందుబాటులో ఉన్న మందుల వివరాలను, ల్యాబ్లో చేస్తున్న పరీక్షలను మెడికల్ ఆఫీసర్లు కమిటీకి వివరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పుట్టపూడి అబ్బు, అంగర సర్పంచ్ వాసా కోటేశ్వర రావు, పడమర ఖండ్రిక సర్పంచ్ తిరునాతి ఆది లక్ష్మి వెంకటేశ్వర రావు, ఎంపీటీసీలు అద్దాల శ్రీనివాస్, ఎం. దుర్గారావు, మెడికల్ ఆఫీసర్ పిఎన్ ఎస్డి రత్న కుమారి, జే అనూజ ప్రియాంక, ఎంపిడివో రామక్రిష్ణ రెడ్డి, తహసీల్దార్ కొమరం సూర్యారావు, హెల్త్ ఎడ్యుకేటర్ బి. రామారావు, యుడిసీ రామారావు, హెల్త్ సూపర్వైజర్ సురేష్, యాళ్ల సూర్య కుమార్, పాలంగి కిషోర్, ఎంపీటీసీ పెద్దిరెడ్డి తమ్మయ్య, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రత్యేక హోదాతోనే ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధి

విద్యార్థి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల పిలుపు

విశాలాంధ్ర - కాకినాడ : విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రత్యేక హెూదా విభజన హామీల సాధనకై కాకినాడ రామారావుపేట స్థానిక ఎస్టీయూ జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి వై. బాబి, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. రాజా అధ్యక్షత వహించారు. విద్యార్థి యువజన సంఘాలు ప్రత్యేక హెూదా విభజన హామీల అమలుకై హిందూపురం నుండి శ్రీకాకుళం వరకు జరుగుతున్న సమరయాత్రను (బస్సు యాత్ర) జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్ధి, యువజన సంఘాల రౌండ్ టేబుల్ సమావేశానికి వివిధ రాజకీయ పార్టీలు సంపూర్ణ మద్దతు తెలియజేశాయి. టీడీపీ కాకినాడ నగర అధ్యక్షులు మల్లుపూడి వీరేంద్ర కుమార్, సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం. రాజశేఖర్, సీపీఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి జి. ఆదినారాయణ, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర అధ్యక్షులు అయినాపురం సూర్యనారాయణ, ఆర్పిఐ సీనియర్ నాయకులు ఎ. రామేశ్వరరావు, సిపిఐ ఎంఎల్ జనశక్తి జిల్లా నాయకులు సతీష్, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్షులు నరాల శివ, ఐఎఫ్టియు రాష్ట్ర కార్యదర్శి జే వెంకటేశ్వర్లు, జనసేన పార్టీ కాకినాడ నాలుగో వార్డు ఇన్చార్జి భాస్కర్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి 8 సంవత్సరాలు అవుతున్నా ఆంధ్ర రాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హెూదా బిజెపి ప్రభుత్వం ఇవ్వకుండా ఆంధ్ర ప్రజలకు తీవ్ర అన్యాయం

చేస్తున్నదన్నారు. ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హెూదా కల్పించడం ద్వారానే అభివృద్ధి సాధ్యమని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్, సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమళ పద్మ, పౌర సంక్షేమ సంఘం నాయకులు సిహెచ్ అజయ్ కుమార్, టిఎన్టియుసి కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు గదుల సాయిబాబా, ధూసర్లపూడి రమణ రాజు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అభివృద్ధి చెందిన రాష్ట్రాల్లో ముందు వరుసలో ఉండేది అన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రత్యేక హెూదా లేకపోవడంతో ఆంధ్రప్రదేశ్లో కొత్తగా పరిశ్రమలు విద్యాసంస్థలు ఏమీ రాలేదు అన్నారు. ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా కార్యదర్శి ఎం. గంగా సూరిబాబు, తెలుగు యువత కాకినాడ పార్లమెంట్ అధ్యక్షులు యనమల శివరామకృష్ణ, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ కే సూర్య, విద్యార్థి యువజన జేఏసీ రాష్ట్ర నాయకులు బుల్లి రాజు, రవితేజ, విద్యార్థి జేఏసీ నాయకులు తిరగాటిపండు, కాకినాడ పార్లమెంట్ ప్రొఫెషనల్ వింగ్ అధ్యక్షులు వనమాడి మోహన్ వర్మ, తెలుగు యువత కాకినాడ నగర అధ్యక్షులు చింతలపూడి రవికుమార్, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి మయూరి, పిడిఎస్యు కాకినాడ డివిజన్ కార్యదర్శి ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రత్యేక హెూదా విభజనములో భాగంగా రాష్ట్రంలో 11 కేంద్రీయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి ఒక విశ్వవిద్యాలయం కూడా పూర్తి చేయలేదన్నారు. అనంతపురం సెంట్రల్ యూనివర్సిటీ ఏర్పాటు చేసినా పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించలేదు అన్నారు. విజయనగరం గిరిజన యూనివర్సిటీ అద్దె భవనాల్లో క్లాసులు జరుగుతున్నాయని తెలిపారు. కాకినాడలో ఏర్పాటు చేస్తున్నన్న పెట్రోలియం యూనివర్సిటీ ప్రారంభించలేదు అన్నారు. జనవరి 20వ తేదీ నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు జరుగుతున్న సమరయాత్ర బస్సు యాత్రను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ నాయకులు గోనెల నాగభూషణం, నాని సూరంపూడి, బత్తుల జీవన్, ఎస్ఎఫ్ఐ కాకినాడ జిల్లా ఉపాధ్యక్షులు పి. వరహాలు, జిల్లా కమిటీ సభ్యులు మాధవ్, కాకినాడ నగర అధ్యక్షులు సత్య, నగర నాయకులు శ్రీనివాసు, కృప, ప్రసాదు, డివైఎఫ్ఐ కాకినాడ కన్వీనర్ పాండవుల దుర్గాప్రసాద్, పార్టీ, ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న తోడు రుణాలు రూ.606 లక్షలు

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : జగనన్న తోడు రుణాలు సకాలంలో తిరిగి చెల్లించడం ద్వారా ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు అందచేసే వడ్డీ రాయితీ ప్రయోజనాలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. మాధవీలత, ఎంపి

మార్గాని భరత్ రామ్ పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి లోని సిఎం క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న తోడు 6వ విడత రుణ మంజూరు, వడ్డీ రాయతీని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వర్చువల్ ద్వారా నిర్వహించి విడుదల చేయగా జిల్లా స్థాయి కార్యక్రమం స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కె. మాధవీలత మాట్లాడుతూ, 202-23 లో జగనన్న తోడు ద్వారా 28,938 మందికి రూ. 71.88 లక్షలు రాయితీ అందించినట్టు తెలిపారు. జగనన్న తోడు పథకం కింద తిరిగి రుణాలు చెల్లించిన వారికి ఉదారంగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లను కోరారు. ఆమేరకు బ్యాంకర్ల కూడా సానుకూలంగా స్పందించారని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 15261 మందికి జగనన్న తోడు కింద దరఖాస్తులు చేసుకోగా 8,027 మందికి బ్యాంకర్లు రుణాలు మంజూరు చేసి 6,061 మందికి రూ. 606.10 లక్షలు రుణాలు మంజూరు చేసినట్టు తెలిపారు. స్థానిక పార్లమెంట్ సభ్యులు మార్గాని భరత్ రామ్ మాట్లాడుతూ జగనన్న తోడు వడ్డీ రాయతి కింద తూర్పు గోదావరి జిల్లాకు చెందిన లబ్ధిదారులకు గత ఆరు విడతల్లో 60,825 మందికి 94,530 రుణాలు మంజూరు చేయడం ద్వారా రూ. 2.54 కోట్ల మేర వడ్డీ రాయితీ లబ్దిదారుల ఖాతాలకు జమ చేసినట్టు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పేద ప్రజల ఆర్థిక అభివృద్దే లక్ష్యంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందిస్తూ ఆర్థిక చేయూత నిస్తున్నారన్నారు. జెడ్పీ చైర్మన్ వి. వేణుగోపాల్, డి సి సి బి చైర్మన్ ఆకుల వీర్రాజు,రుడా చైర్ పర్సన్ ఎమ్. షర్మిలా రెడ్డి, రాష్ట్ర ఖాదీ బోర్డ్ చైర్మన్ పిల్లి నిర్మల, రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్, డి ఆర్ డి ఎ పిడి ఎస్. సుభాషిణి, డిఆర్డిఏ సిబ్బంది, జగనన్న తోడు లబ్దిదారులు పాల్గొన్నారు.

యువకుడి మృతి

విశాలాంధ్ర - యు కొత్తపల్లి : ఇటీవల గడ్డి మందు త్రాగి కాకినాడ ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న కొత్తపల్లి గ్రామానికి చెందిన గోనేల శాంతి కుమార్ బుధవారం మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. కొంతకాలంగా మెరుగైన వైద్యం అందిస్తున్నప్పటికీ రోజు రోజుకు ఆరోగ్య పరిస్థితి క్షీణించడంతో తుది శ్వాస వదిలినట్లు పేర్కొన్నారు. శాంతి కుమార్ మృతిచెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి.

శ్రీ భారతి విద్యాసంస్థల్లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ప్రత్తిపాడు : కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఓమ్మంగి, రాచపల్లి శ్రీ భారతి విద్యాసంస్థల్లో కరస్పాండెంట్ సుంకర వీరబాబు ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. పిల్లలు రైతుల వేషధారణలతో,

డూడూ బసవన్నను ఉరేగిస్తూ బసవన్నగా పిల్లలు ఏర్పడి, వివిధ వేషధారణలతో భారత దేశ సాంప్రదాయం ఉట్టి పడేలా కార్యక్రమాలు చేపట్టారు. భోగి మంట వేసి, గొబ్బియాల్లో పాటలతో పిల్లలు అలరించారు, పిల్లలు సంప్రదాయం ఉట్టిపడేలా వేషధారణలతో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ వీరబాబు మాట్లాడుతూ పిల్లలకు, తల్లిదండ్రులకు, మిత్రులు, శ్రేయోభిలాషులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసి, పండుగ విశిష్టతను, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను, రైతు యొక్క ప్రాధాన్యతను, పాడి పంటల గురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుంకర గంగాధర్ రామారావు, ప్రిన్సిపాల్ రామిశెట్టి బుల్లి రామన్న, ఏవో చేవల రాము, సూరిశెట్టి సత్యనారాయణ, సుంకర గంగబాబు, చెరుకూరి అనురాధ, పెట్టుంమూర్తి, రామకుర్తి నాగ చిన్న, అంబటి చక్రవేణి, విద్యార్థులు తల్లితండ్రులు ముత్యాల సత్యనారాయణ, సిబ్బంది పాల్గొన్నారు.

పొలంబడిని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - కిర్లంపూడి : రైతు ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జోకా అమృత అన్నారు. వైయస్సార్ పొలంబడి కార్యక్రమంలో భాగంగా బుధవారం కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో డాక్టర్ వైయస్సార్ పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పలు సలహాలు,

సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా అమృత మాట్లాడుతూ రైతులు విధిగా పంట నమోదు చేసుకోవాలని సూచించారు. భూమి పాస్ బుక్ జెరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్ తీసుకుని సంబంధిత రైతు భరోసా కేంద్రానికి వెళ్లి పంట నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కాళ్ల బలరాం, పొలంబడి రైతులు పాల్గొన్నారు.

చిరు వ్యాపారులకు జగనన్న తోడు

విశాలాంధ్ర - కాకినాడ : జగనన్న తోడు పథకం చిరు వ్యాపారులకు నిజమైన తోడు అని కాకినాడ ఎంపీ వంగా గీత పేర్కొన్నారు. బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ముఖ్య మంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి జగనన్న తోడు పథకం కింద ఆరో విడతలో

చిరు వ్యాపారులు, సంప్రదాయ చేతి వృత్తుల వారికి బ్యాంకుల ద్వారా రూ. 10 వేలు చొప్పున వడ్డీలేని రుణాలను బటన్ నొక్కి ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వివేకానంద సమావేశ మందిరం నుంచి ఎంపీ వంగా గీత, కలెక్టర్ కృతికా శుక్లా, అసిస్టెంట్ కలెక్టర్ ప్రఖర్ జైన్..డీఆర్డీఏ, మెప్మా అధికారులు, లబ్దిదారులతో కలిసి హాజరయ్యారు. కార్యక్రమంలో జగనన్న తోడు కింద ఇప్పటికే లబ్దిపొంది విజయవంతంగా చిరువ్యాపారాలు నిర్వహిస్తున్న వివిధ ప్రాంతాలకు చెందిన లబ్దిదారులు తమ ఉత్పత్తులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ వంగా గీత మాట్లాడుతూ పథకాన్ని లబ్దిదారులు సద్వినియోగం చేసుకొని, తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.

ఆరో విడతలో రూ. 16.90 కోట్ల రుణాలు: కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా: కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ జగనన్న తోడు పథకం ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా రూ.10 వేలు చొప్పున బ్యాంకు ద్వారా అందుతున్న వడ్డీ లేని రుణాలతో చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిదారులకు ప్రయోజనం కలుగుతోందన్నారు. జగనన్న తోడు పథకం ద్వారా ఆరో విడతలో జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలకు చెందిన 10,995 మంది లబ్ధిదారులకు రూ. 10.99 కోట్లు, పట్టణ ప్రాంతాలకు చెందిన 5,906 మంది లబ్దిదారులకు రూ. 5.91 కోట్లు రుణాలు మంజూరైనట్లు తెలిపారు.

జూదం, కోడిపందాలు చట్టరీత్యా నేరం

విశాలాంధ్ర - తాళ్లపూడి : సంక్రాంతి సందర్భంగా ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు అవకాశం ఇవ్వకుండా కేవలం భారతీయ సంస్కృతి సాంప్రదా

యాలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని తాళ్లపూడి ఎస్ ఐ తెలిపారు. ఆటల పోటీలు , ముగ్గుల పోటీలు వంటి కార్యక్రమాలను నిర్వహించాలని , కోడిపందాలు, జూదం వంటి కార్యక్రమాలకు పాల్పడటం చట్టరీత్యా నేరమని కేవలం ఆటలు పోటీలు నిర్వహిస్తూ సంక్రాంతి పండుగను ఆనందం గా నిర్వహించుకోవాలని ఎస్ఐ రమణ కోరారు. మండలంలోని పలు గ్రామాల్లో ఇటువంటి అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాలు

విశాలాంధ్ర - కాకినాడ : తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కాకినాడ వివేకానంద్ పార్కులో నిర్వహిస్తున్న గాంధీనగర్ శాఖ గ్రంథాలయానికి పెద్దాపురం మండలం వడ్ల మూరు గ్రామానికి చెందిన కీర్తిశేషులు గోలి వీర వెంకట సత్య సాయిరాం ప్రసాద్ జ్ఞాపకార్థం వారి సోదరులు గోలి

వీర వెంకట సతీష్ 50,000 విలువ కలిగిన పుస్తకములను బహుకరించారు. ఈ పుస్తకములను గోలి సతీష్ లైబ్రేరియన్ ములంపాక శ్రీనివాసరావుకు అందించారు.. ఈ సందర్భంగా లైబ్రేరియన్ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రంథాలయ పాఠకులకు ఎంతగానో ఉపయోగపడే వివిధ రకాల పుస్తకములను బహుకరించి నందుకు గాను గోలి సతీష్కి వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

మేలో అమృత్ ఉత్సవాలు

విశాలాంధ్ర - కాకినాడ : కేంద్ర మంత్రి, పట్టాభివృద్ధి మంత్రిత్వశాఖ, స్మార్టిసిటీ మిషన్ ఆధ్వర్యంలో మే నెలలో అమృత్ ఉత్సవాలు నిర్వహించనున్నట్టు కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కె.రమేష్ చెప్పారు. ఈ అంశంపై స్మార్టిసిటీ మిషన్ డైరెక్టర్ పూనల్ కుమార్ బుధవారం దేశంలోని వివిధ

స్మార్టిసిటీ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అనంతరం కమిషనర్ రమేష్ వీటి వివరాలను వెల్లడించారు. స్మార్టిసిటీకి ఎంపికైన 100 నగరాల్లోను కేంద్ర ప్రభుత్వ పర్యవేక్షణలో పెద్ద ఎత్తున అమృత్ ఉత్సవాలు నిర్వహించాలని నిర్ణయించారన్నారు. త్వరలోనే ఇందుకు సంబంధించి ఉత్సవాలు తేదీలు, చేపట్టే కార్యక్రమాల వివరాలను ప్రకటిస్తామన్నారు. స్మార్టిసిటీ సూపరింటెండెంట్ ఇంజనీర్ పి.వెంకట్రావు, అధికారులు పాల్గొన్నారు.

కాట్రేనికోన హైస్కూల్లో సంక్రాంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - కాట్రేనికోన : కాట్రేనికోన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి శోభ సంతరించుకుంది. బుధవారం పాఠశాల ఆవరణలో సంక్రాంతి ఉత్సవాలు ఘనంగా

నిర్వహించారు. సంక్రాంతి సాంప్రదాయాలకు కనుగుణంగా భోగి మంటలు వేశారు. విద్యార్థులు భోగిమంటలు చుట్టూ తిరిగి సంక్రాంతి పాటలు పాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నూలు వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-అనపర్తి: నిజాలు నిర్భయంగా వెల్లడిస్తూ నిత్యం వాస్తవాలను ప్రచురిస్తూ నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న

దినపత్రిక విశాలాంధ్ర అని రాష్ట్ర రెడ్డి కార్పొరేషన్ డైరెక్టర్, పార్టీ మండల కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు) ప్రశంసించారు. బుధవారం స్థానిక రాంబాబు ఇంటి ఆవరణలో విశాలాంధ్ర 2023 మల్టీకలర్ క్యాలండర్ను రాంబాబు ఆవిష్కరిం చారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను పత్రిక రూపంలో నిలదీస్తూ 70 ఏళ్లుగా ప్రజల పక్షాన నిలుస్తున్న పత్రిక విశాలాంధ్ర అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సలహా మండలి చైర్మన్ చైర్మన్ పడాల శ్రీనివాసరెడ్డి, ప్రముఖ వ్యాపారవేత్త సత్తి గంగాధర్ రెడ్డి, సత్తి శ్రీనివాసరెడ్డి (ఎస్ ఎస్),సీనియర్ పాత్రికేయులు, ఐజేయు నాయకులు సత్తి శ్రీనివాసరెడ్డి, అనపర్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సత్తి వెంకట రెడ్డి (విశాలాంధ్ర), ఉపాధ్యక్షులు పడాల నాగిరెడ్డి, ట్రెజరీ కర్రి నాగేశ్వర రెడ్డి, సెక్రెటరీ అమరేంద్రబాబు (అమర్), జాయింట్ సెక్రెటరీ మల్లిడి సత్యనారాయణ రెడ్డి (సత్తిరెడ్డి), ప్రెస్ క్లబ్ సభ్యులు కొవ్వూరి నాగ శ్రీనివాసరెడ్డి, మడికి శ్రీను, దొమ్మేటి లోకేంద్ర, సత్తి ఆది రెడ్డి, సత్తి ప్రదీప్ రెడ్డి, సత్తి అరుణ్ కుమార్ రెడ్డి, గొలుగూరి అనిల్ శేఖర్ రెడ్డి, మధు, నల్లమిల్లి రామారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ల ప్రదర్శన

విశాలాంధ్ర - తాళ్ళపూడి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జగన్న శాశ్వత భుహక్కు పథకం క్రింద స్వమిత్వా సర్వే కార్యక్రమాన్ని వేగవంతం గా చేసేందుకు ఏర్పాటు చేసిన వి.టాల్ డ్రోన్ పని తీరును తూర్పు గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ బుధవారం పరిశీలించారు. తాళ్లపూడి మండలం లోని మలకపల్లి హైస్కూల్ ఆవరణలోని క్రీడా ప్రాంగణం లో వి టాల్ డ్రోన్ ను ప్రదర్శించారు. కొత్తగా వి.టాల్ డ్రోన్లు ను కొవ్వూరు, నిడదవోలు క్లస్టర్లకు కేటాయించారని సర్వే ఏ.డి లక్ష్మణరావు తెలిపారు. డ్రోన్ ఫైలెట్స్ తో జాయింట్ కలెక్టర్ ఎం తేజ్ భరత్ మాట్లాడుతూ మార్చ్ నెలాకరుకు నెలాఖ్మ సర్వే పూర్తి చేయాలని తెలిపారు. సాంకేతికపరమైన ఇబ్బందులను వారు జాయింట్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. కొవ్వూరు ఆర్డీఓ మల్లిబాబు ద్వారా పైలట్స్ అవసరాలు తెలియచేయాలని అన్నారు. ఈ సందర్భంగా డి. ఏ లక్ష్మణరావు మాట్లాడుతూ కొత్తగా కేటాయించిన డ్రోన్స్ పరిశీలించేందుకు జాయింట్ కలెక్టర్ తో పాటు వచ్చామని, గ్రామ కంటం, వ్యవసాయ భూములు మొత్తం సర్వే చేయటం లో భాగంగా ఏరియల్ లో ప్రాథమికంగా డ్రోన్ ద్వారా సర్వే చేసి అనంతరం ఆ ఏరియా లో సిబ్బంది వివరంగా సర్వే చేస్తారని తెలిపారు.

నేటి యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద

విశాలాంధ్ర - కాకినాడ రూరల్ : నేటి యువతకు స్ఫూర్తి స్వామి వివేకానంద అని కాకినాడ సబ్ డివిజన్ డీఎస్పీ పడాల మురళీకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక కాకినాడ విద్యుత్ నగర్ ఐడియల్ డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

నిర్వహించారు. ఐడియా కళాశాల అకాడమిక్ డైరెక్టర్లు మేర్ల రంజిత్, వాసు కొప్పిశెట్టి ఆధ్వర్యంలో గత రెండు రోజులుగా నిర్వహించిన వెస్టన్ డాన్స్ సాంస్కృతిక కార్యక్రమాలు పాటల పోటీలు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా డిఎస్పీ పడాల మురళీకృష్ణ రెడ్డి పాల్గొని స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఇటీవల కాకినాడ బీచ్ మార్తాన్ రన్లో 21 కిలోమీటర్స్ రన్లో విజేతగా నిలిచి ఫుడ్ టెక్నాలజీ చదువుతున్న బిందాన వీరేంద్ర కిరణ్, పలు సంస్కృతి కార్యక్రమాలలో పాల్గొన్న విజేతలకు కాకినాడ డిఎస్పి పడాల మురళీకృష్ణ రెడ్డి జ్ఞాపికతో సత్కరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ వాసు కొప్పిశెట్టి మాట్లాడుతూ కళాశాల కరస్పాండెంట్ చిరంజీవిని కుమారి ఆదేశాలతో ప్రతి ఏటా చదువుతోపాటు ఆటలు పోటీల్లో మా కళాశాల ముందు ఉంటుందని అన్నారు. అనంతరం డిఎస్పి పడాల మురళీకృష్ణారెడ్డిని దుశ్శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందించారు. ఈ కార్యక్రమంలో ఐడియల్ కళాశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

కాటన్ బ్యారేజీపై భారీ వాహనాల రాకపోకల బంద్

విశాలాంధ్ర - రాజమండ్రి : కాటన్ బ్యారేజీ రక్షణకు ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టారు. బ్యారేజీపై భారీ వాహనాలు ప్రవేశించడంతో బ్యారేజీ వ్యవస్థ దెబ్బతింది. ఈ నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లా

విజ్జేశ్వరం వద్ద గడ్డర్లు ఏర్పాటు చేసి భారీ వాహనాల రాకపోకలు నిరోధించారు. బ్యారేజీపై ద్విచక్ర వాహనాలు, అంబులెన్సు, కార్లకు మాత్రమే ప్రయాణించేలా గడ్డర్లు ఏర్పాటు చేసి భారీ వాహనాలకు కళ్ళెం వేసినట్లు బ్యారేజీ ఏఈ నాగలక్ష్మి తెలిపారు.

విద్యార్థులకు సంస్కృతి తెలియజేయాలి

విశాలాంధ్ర - సీతానగరం: మన సంస్కృతి సాంప్రదాయాలు విద్యార్థులకు తెలిసేలా సూర్య చంద్ర ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. దీనిలో భాగంగా పాఠశాల ఆవరణను పూల

దండలు, మామిడి తోరణాలతో అలంకరించి విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను, మన సాంప్రదా యాలను తెలియజేశారు. స్కూల్ చైర్మన్ జి. కనికి రెడ్డి, సెక్రెటరీ, కరస్పాండెంట్ కె. ప్రసన్న రెడ్డి, ప్రధానోపాధ్యాయులు ఫణీంద్రరావు ముఖ్య అతిథులుగా విచ్చేసి విద్యార్థులకు సంక్రాంతి విశిష్టతను తెలియజేస్తూ వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.

దీప్తి డిగ్రీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - మామిడికుదురు : మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి విద్యార్థినులు కళాశాల ప్రాంగణంలో ముగ్గులు చిత్రీకరించారు.

పెద్ద ఎత్తున భోగి మంట వేసి సందడి చేశారు. పలువురు వక్తలు మాట్లాడుతూ పండుగ విశిష్టతను విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డివివి సత్యనారాయణ, సహాయ ప్రిన్సిపాల్ మోకా రంగారావు, అడబాల ఈశ్వరరావు, గుబ్బల ఏడుకొండలు, జక్కంపూడి శివ, స్వామినాయుడు, మౌనిక, వాసంశెట్టి నాగరాజు, కోడూరి వెంకటేష్, యాలంగి రవికుమార్, పొన్నమండ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వివేకానందలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - రాజోలు : సంస్కృతి సాంప్రదాయ ప్రదర్శనలతో మలికిపురం మండలంలోని విశ్వేశ్వరాయపురంలోని వివేకానంద ఆంగ్ల మాధ్యమ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు కరెస్పాండెంట్ పివివి వర ప్రసాద్, అడ్వైసర్ రమేష్ బాబు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో రోకలితో పసుపు దంచడం, తిరగలి ఆడడం, వంటి ప్రాచీన పద్ధతులు ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన పిండి వంటలు చూపరులను ఆకట్టుకున్నాయి. 10, 6వ తరగతి విద్యార్థినిలు ప్రదర్శించిన కోలాటం అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిరంకుశ పాలన

విశాలాంధ్ర-టి.నరసాపురం: రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందని తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జయ్యవరపు శ్రీ రామ మూర్తి తెలిపారు. పార్టీ ఆదేశాల మేరకు కె జగ్గవరం గ్రామంలో ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమం బుధవారం నిర్వ హించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి పాలనలో ప్రజలు అనేక సమస్యలు ఎదుర్కోంటున్నారని తెలిపారు.రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్నంటు తున్నాయని విమర్శించారు. జగన్ పిచ్చి చేష్టల వలన సాఫ్ట్ వేర్ కంపెనీలు ప్రక్క రాష్ట్రాలకు తరలి పోతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో ప్రతిపక్ష నాయకులకు భద్రత కల్పించడంలో ప్రభుత్వం విఫలమైందని తెలిపారు.రోడ్లన్నీ అధ్వాన్నంగా వున్నాయని తెలిపారు. ప్రజలజీవన ప్రమాణాలు పెరగాలన్నా, రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా చంద్రబాబు నాయుడు మరలా ముఖ్యమంత్రి కావాలి అన్నారు. కేతవరం ఉప సర్పంచ్ భీమవరపు జగన్మోహనరావు,గ్రామ కమిటీ అధ్యక్షులు జయ్యవరపు శ్రీనివాసరావు, అద్దంకి రాంబాబు, పరసా బాల రాజు,డోలా రామయ్య, బొడ్డపాటి నవీన్, బొడ్డపాటి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు

విశాలాంధ్ర- జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం మండలంలో కోడిపందాలు నిర్వహించకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసినట్లు జంగారెడ్డిగూడెం తహశీల్దార్ కే. స్లీవ జోజి తెలిపారు. మండలంలోని టెక్కినవారిగుడెం, నిమ్మలగూడెం, అమ్మపాలెం, కట్టవ పొదలవారిగూడెం గ్రామాలలో తహశీల్దార్ స్లీవ జోజి ఆధ్వర్యంలో బుధవారం గ్రామ సభలు నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన గ్రామ సభలలో ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ఎటువంటి జూద క్రీడలకు వెళ్లకుండా ప్రజలంతా తమ తమ కుటుంబాలతో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు.సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాలలో కోడిపందాలు,పేకాట, గుండాట వంటి జూద క్రీడలు నిర్వహిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని తహశీల్దార్ హెచ్చరించారు.

ప్రతి పేదవాడికి సంక్షేమ ఫలాలు

విశాలాంధ్ర - నిడమర్రు: రాష్ట్రంలో ప్రతి పేదవాడికి అర్హత గల ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదేనని ఉంగుటూరు శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు(వాసు బాబు) అన్నారు.బుధవారం నిడమర్రు మండలం మందలపర్రు గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని స్థానిక సమస్యలు తెలుసుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు గురించి వివరించారు.గడప గడప కు కార్యక్రమంలో అనంతరం రూ 40 లక్షల అంచనా వ్యయంతో వ్యయంతో నిర్మించిన గ్రామ సచివాలయం బిల్డింగ్ ను ,రూ 22 లక్షల రూపాయలతో అంచనా వ్యయంతో నిర్మించిన రైతు భరోసా కేంద్రం ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ ఇందుకూరి సూర్యకాంతం, ఎంపీపీ ధనుకొండ ఆదిలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యులు కోడే కాశీ, వైఎస్ఆర్ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు గాజు రాజు వెంకట సుబ్బరాజు(పెదబాబు), ఎంపీడీవో ప్రకాష్ ,ఏవో బిన్నీ బాబు ,తదితరులు పాల్గొన్నారు.

గురుకుల పాఠశాలలో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర- తాడేపల్లిగూడెం రూరల్ : పెద తాడేపల్లి గ్రామంలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలలో బుధవారం ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు సంప్రదాయ దుస్తులు అందరిని అలరించాయి. సన్నాయి వాయిద్యాలు, గంగిరెద్దుల నృత్యాలు, చిలక జోస్యం, లాంటి కార్యక్రమాలు విద్యార్థులు వేషధారణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కబాడీ, వాలీబాల్ రన్నింగ్, కోకో లెమన్ స్పూన్ తదితర ఆటలు ఫోటోలు నిర్వహించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రాజారావు మాట్లాడుతూ విద్యార్థులు తల్లిదండ్రులు బంధుమిత్రులు కలిసి సుఖసంతోషాలతో సంక్రాంతి పండుగ నిర్వహించుకోవాలని కోరారు. కులమతాలకు అతీతంగా నిర్వహించే సంక్రాంతి పండుగ గ్రామీణ ప్రాంతాల్లో అత్యంత ప్రాధాన్యత కలిగి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గురువుల పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : కొత్తూరు గ్రామంలో చెరువులో పడి ఇటీవల మృతి చెందిన అప్పసాని కుమారి, అప్పసాని జాన్ ల చిన్నారుల కుటుంబ సభ్యులకు సర్పంచ్ కూడవల్లి హనుమంతు ఆధ్వర్యంలో గ్రామస్తుల సహకారంతో ఒక లక్ష 87 వేల రూపాయలు ఆర్థిక సహకారం అందజేశారు. ఆర్థిక సహకారంతోపాటు 10 బస్తాల బియ్యాన్ని, కిరాణా సరుకులు అందజేశారు ఈ సందర్భంగా సర్పంచ్ హనుమంతు మాట్లాడుతూ మానవతా దృక్పథంతో సాయం కోసం ఎదురుచూసే పేద అనాథ లకు ప్రతి ఒక్కరూ సహాయం చేయాలని కోరారు కుటుంబంలో చిన్నారులను కోల్పోయి బాధలో ఉన్న సంచార జాతుల కుటుంబ సభ్యులకు తమ వంతు ఆర్థిక సహాయం చేసిన గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ ఉప్పు నరసింహమూర్తి, తో పాటు ఆరుగొలను సర్పంచ్ పితల బుచ్చిబాబు, గ్రామ జనసేన అధ్యక్షుడు మాసాబత్తుల సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్ బాదం సూర్యచంద్రరావు, మాజీ ఎంపీటీసీ కుడపల్లి నరసింహమూర్తి, ఉప్పు మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు

విశాలాంధ్ర - లింగపాలెం : ధర్మాజీగూడెం పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ మండల స్థాయి పోటీలు ముగిశాయి. రెండు రోజులపాటు వీటిని శింగగూడెం హైస్కూలులో నిర్వహించారు. ఈ సందర్భంగా విజేతలకు జంగారెడ్డిగూడెం డీఎస్పీ కె.వి.సత్యనారాయణ మెమెంటోలు అందించారు. ఈ సందర్భంగా ఈయన మాట్లాడుతూ సంక్రాంతికి ఇటువంటి క్రీడలపై యువత ఆకర్షితులవ్వటం సంతోషమని అన్నారు. జూద క్రీడలవైపు యువత దృష్టి పెట్టకూడదని, మంచి మార్గం వైపు పయనించాలన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ ఆర్.వి.మురళీకృష్ణ, సీఐ మల్లేశ్వరరావు, ఎస్ఐ చెన్నారావు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి జనసేన ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - జీలుగుమిల్లి : నిరుపేద కుటుంబం నివాసం ఉండే ఇల్లు కాలిపోవడంతో ఆరుగురు కుటుంబ సభ్యులు నిరాశ్రయులు అయ్యారని జీలుగుమిల్లి మండలం జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము అన్నారు. బుధవారం అంకన్న గూడెం పంచాయతీ దిబ్బగూడెం గ్రామానికి చెందిన సోడం రావులమ్మ ఇల్లు కాలిపోవడంతో మూడు వేల రూపాయలు విలువైన నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు కుటుంబాలు ఉండే ఇల్లు కాలిపోవడంతో ప్రభుత్వం వారిని ఆదుకోవాలని కోరారు జనసేన పార్టీ నుండి ఈ ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు కర్పోతుల రాజకుమార్ మండల ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటేశ్వరరావు కోల మధు రూప సత్యనారాయణ బండారు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

రణస్థలంకు తరలిరండి

విశాలాంధ్ర - తాళ్లపూడి : జనసేన పార్టీ మన కోసం కాదని, మన పిల్ల భవిష్యత్ కోసం గెలిపించుకోవాలని, జనసైనికులు అంతా నాయకుడు పవన్ కళ్యాన్ కోసం పని చేయాలని జనసేన నాయకురాలు సుభాషిణి కోరారు. మండలం లోని పలు గ్రామాల్లో జనసైనికులతో పర్యటించిన ఆమె వేగేశ్వరపురం లో జనసైనికుల తో కలిసి నూతన సంవత్సర కాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ 12 తేదీన జరిగే రణస్థలం పేరుతో యువశక్తి చేపట్టే కార్యక్రమానికి ప్రతి జన సైనికుడు కదిలి రావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో తైలం పోసారవు, తైలం బాబ్జి, బుద్ధాల గాంధీ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి వైపరీత్యాల నష్టాల నివారణకు ప్రణాళిక

జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర - ఏలూరు : ప్రకృతి వైపరీత్యాలు విపత్తుల ద్వారా కలిగే నష్టాలను తగ్గించుకొనే దిశగా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ప్రకృతి వైపరీత్యాల వల్ల కలిగే నష్టాలు నియంత్రణ, ముందస్తు చర్యలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రకృతి విపత్తులైన వరదలు, భారీ వర్షాలు, తుఫాను, కరువు వంటివి ఏర్పడిన సమయంలో కలిగే నష్టాలను తగ్గించుకొనేందుకు, వాటి వల్ల కలిగే నష్టాలను అధికమించే విషయంపై తీసుకోవలసిన చర్యలు గురించి అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. భవిష్యత్ లో ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టం సంభవించకుండా ఉండేందుకు చేపట్టవలసిన ముందస్తు పనుల వివరాలతో కూడిన సమగ్ర ప్రతిపాదనలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి ఎవిఎస్ఎస్ మూర్తి, ఎస్ ఇ ఇరిగేషన్ శ్రీనివాసరావు, డిఆర్ ఆర్ డబ్ల్యూఎస్ ఎస్ఇ వెంకటేశ్వరరావు, ఫైర్, ఎపి ట్రాన్స్ కో, ఆర్ అండ్ బి , పంచాయితీరాజ్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు కారుమూరి సాయం

విశాలాంధ్ర - తణుకు : రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు మరోసారి తన దాతృత్వం ప్రదర్శించు కున్నారు. అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన కుటుంబాన్ని తక్షణమే ఆదుకుని శభాష్ అనిపించుకున్నారు. తణుకు నియోజక వర్గంలోని తన సొంత గ్రామమైన అత్తిలి పక్కనే ఉన్న ఈడేరులో బుధవారం తెల్లవారుఝామున ఓ పూరిల్లు అగ్నికి ఆహుతైంది. సమాచారం తెలుసుకున్న మంత్రి కారుమూరి తక్షణమే బయలుదేరి వెళ్ళారు. అగ్నిమాపక సిబ్బందికి ఫోన్ చేసి ప్రమాద నివారణ చర్యలకు ఆదేశించారు. మంత్రి ఆదేశాలతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసి నష్టం నివారణ చర్యలు తీసుకోవడంతో ప్రాణనష్టం తప్పింది. ఇంట్లో ఉన్న సామానులు, విద్యార్థుల పుస్తకాలు కాలి బూడిదయ్యాయి. తక్షణమే మంత్రి కారుమూరి 15 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు కొనిస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం తరపున అవసరమైన అన్ని రకాల సహాయసహకారాలు అందించాలని అధికార యంత్రాంగాన్ని ఆయన ఆదేశించారు.

సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షిద్దాం

విశాలాంధ్ర- పోడూరు: కనుమరుగయిపోతున్న సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించుకుందామని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గ స్థాయిలో ధర్మారావు పౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సంక్రాంతి సంబరాలలో భాగంగా బుధవారం మండలంలోని జిన్నూరులో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో 8 గ్రామాల నుండి 40మంది మహిళలు పోటీలలో పాల్గొనగా పాల్గొన్న వారందరికీ ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు చీరలను అందజేశారు ఈ పోటీలలో ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలు పొందిన వారికి బహుమతులను ఎమ్మెల్యే అందజేశారు. టిడిపి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు పెచ్చెట్టి బాబు పెచ్చెట్టి బాబు న్యాయ నిర్ణే తలుగా వ్యవహరించారు. మండల టిడిపి అధ్యక్షులు జి. సూర్యనారాయణ రాజు, స్థానిక టిడిపి నాయకులు దేవళ్ళ ప్రసాద్, దేవళ్ళ రామకోటి పాలవలస తులసీరావు బీహెచ్ సత్యనారాయణ రాజు దాసరి రత్నరాజు కె ఎస్ ఎన్ రాజు కాశి రాజు సుబ్రమణ్యం మేడిశెట్టి బుజ్జి విప్పర్తి చిట్టిబాబు కుక్కల మునీంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - భీమడోలు : భీమడోలు మండలం పూళ్ల గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. కల్లి సుబ్బారావు శ్రీమతి లక్ష్మీకాంతమ్మ పేరు మీద వారి మనవరాలు డాక్టర్ సువర్ణ లక్ష్మిఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఉచిత వైద్య శిబిరంలో గుండె, పంటి పరీక్షలు నిర్వహించారు.అనంతరం అవసరమైన మందులు ఉచితంగా అందించారు. డాక్టర్ సువర్ణ లక్ష్మి మాట్లాడుతూ పుట్టిన ఊరికి సేవ దృక్పథంతో తమ తాత నాయనమ్మ పేరుమీద పూళ్ళ గ్రామంలో మీద ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి వచ్చిన పేదవారికి ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేసినట్టు తెలిపారు. పుప్పాల శ్రీనివాసరావు, మాజీ శాసనసభ్యులు గన్ని వీరాంజనేయులు పూళ్ల పరిసర ప్రాంత ప్రజలు పాల్గొన్నారు.

స్వామి వివేకానంద జయంతోత్సవాలు ప్రారంభం

విశాలాంధ్ర-ఉంగుటూరు: కైకరం సాయి యువసేన ఆధ్వర్యంలో స్వామి వివేకానంద 160వ జయంతోత్సవాలు బుధవారం ప్రారంభమయ్యాయి. స్థానిక ఎంపీపీ ఫౌండేషన్ స్కూల్లో సాయి యువ సేన పూర్వాధ్యక్షుడు జేఎంవీ స్వామి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో స్థానిక పాఠశాల హెచ్ఎం వేము శ్రీహరి స్వామి వివేకానంద చిత్రపటానికి పుష్పమాల సమర్పించి నివాళులు అర్పించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణ. దేశభక్తి , నిబ్బద్ధతలను ప్రబోధించిన వివేకానందుడుకారణ జన్ముడన్నారు. వక్త జటావల్లభుల రామమూర్తి సాయియువసేన మూడు దశాబ్దాలుగా స్వామి వివేకానంద జయంతిని నిర్వహించడం అభినందనీయమన్నారు. సాయియువసేన తరపున మాధవ విద్యారణ్య స్వామి విద్యార్థులకు దేశభక్తి గీతాలాపన పోటీలు నిర్వహించారు. నిత్యం హాజరు కలిగిన. విద్యార్థులకు దేశభక్తి గీతాలాపన పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు అందజేరనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో పిరిడి ప్రసాద్ నరసింహారావు సంధ్యా తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన శ్రీ చైతన్య సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర - ఏలూరు : స్థానిక శాంతినగర్ శ్రీ చైతన్య పాఠశాలలో శ్రీచైతన్య విద్యాసంస్థల రీజనల్ ఇంచార్జ్ సుంకర పార్థసారథి, జోనల్ కోఆర్డినేటర్ సిహెచ్. ఉదయభాస్కర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శివకుమారి మాట్లాడుతూ భావితరాలకు మన సంస్కృతి, సాంప్రదాయాలను బహుమానంగా ఇవ్వాలనే ఆకాంక్షతో నేడు తమ పాఠశాలలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్నట్టు ఆమె తెలిపారు. మరియు తల్లిదండ్రులకు, శ్రేయోభిలాషులకు తమ సంస్థ తరఫున సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భోగి మంటలు, చిన్నారుల విచిత్ర వేషధారణ, ప్రత్యేక కోలాటం, బొమ్మల కొలువు, ప్రత్యేక ముగ్గుల పోటీలు, చిన్నారులకు భోగి పళ్ళు, సాంస్కృతిక కార్యక్రమాలు అద్యంతం అలరించాయి. అనంతరం అనేక పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం జరిగింది.సభలో ఎకడమిక్ డీన్ జె.సంజీవ్ కుమార్, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ షమ్మీ బేగం,ప్రైమరీ ఇంచార్జ్ నరీనా, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ షబానా, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ శ్రేణుల కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎంపీ భరత్

విశాలాంధ్ర - నిడదవోలు : నిడదవోలు మండలం పురుషోత్తపల్లి గ్రామంలో ఇటీవల మృతిచెందిన వైసీపీ శ్రేణుల కుటుంబ సభ్యులను బుధవారం వైఎస్ఆర్ సీపీ పార్లమెంటరీ చీఫ్ విప్, రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ రామ్ పరామర్శించారు. పురుషోత్తపల్లి పీఏసీఎస్ అధ్యక్షుడు సుంకవల్లి శ్రీహరి మామయ్య జుజ్జవరపు బుచ్చిరాజు ఇటీవల దివంగతులయ్యారు. జుజ్జవరపు కుటుంబ సభ్యులను ఎంపీ భరత్ పరామర్శించి తన ప్రగాఢ సంతాపాన్ని తెలిపారు. అలాగే పురుషోత్తపల్లి గ్రామ వైసీపీ కార్యకర్త కుమ్మరి భాస్కరరావు సతీమణి పాపమ్మ ఇటీవల మరణించగా ఆ కుటుంబ సభ్యులను ఎంపీ భరత్ పరామర్శించారు. భాస్కరరావు కు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

పుల్లేటికుర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర - అంబాజీపేట : రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ ద్వారా పరిపాలనలో నూతన ఒరబడిని తీసుకొచ్చామని పి గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. మండలంలోని పుల్లేటికుర్రులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిట్టిబాబు మాట్లాడుతూ అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాల్ని చేరువ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, జెడ్పీటీసీ బూడిద వరలక్ష్మి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు, ఎంపీటీసీల సమాఖ్య అధ్యక్షుడు ముత్తాబత్తుల ప్రశాంత్, ఎయంసి వైస్ చైర్మన్ నాగవరపు నాగరాజు, సొసైటీ అధ్యక్షులు నీతిపూడి వెంకటరమణ, ఎంపీటీసీలు కుసుమ వెంకటేష్, వడలి కష్టమూర్తి, వైసీపీ మండల శాఖ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు, నందుల ఆదినారాయణ, అందె మూర్తి, కాండ్రేగుల గోపి, అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వికలాంగులకు జైపూర్ కృత్రిమ కాళ్ళు

విశాలాంధ్ర - తాళ్ళపూడి : కొవ్వూరు మండలం చిడిపి గ్రామం లోని దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ద్వారా సేవ కార్యక్రమం లో భాగంగా రాజమండ్రి పరిసర గ్రామాలు అమలాపురం, మలకపల్లి, గుటాల, చాగల్లు, నల్లజర్ల, ఏలూరు, బీమవరం, చిత్తూరు, చిడిపి ప్రాంతములకు చెందిన 13 మంది వికలాంగుల ను బెంగుళూరు తీసుకుని వెళ్లి 11మందికి జైపూర్ కృత్రిమ కాళ్ళు, బీమవరం పట్టణానికి చెందిన పోలియో తో ఉన్న ఇద్దరు యువకులకు 60 వేల రూపాయలు విలువ చేసే కెలిబర్స్, మరియు క్లచెర్స్,7 గురికి 18 వేల రూపాయలు విలువ చేసే క్లచెర్స్ ఉచితంగా ఏర్పాటు చేశారు. వీటితో పాటు బెంగుళూరు లోని నారాయణ సేవ సంస్థ ఆధ్వర్యంలో ఫ్రీగా ఇచ్చే రోబోటిక్ లింబ్స్ కొలతలు తీసే కార్యక్రమాన్ని చేపట్టినట్లు, వారందరికీ రోబోటికి లింబ్స్ ను నారాయణ సేవ సంస్థ ద్వారా అందిస్తామని, సంస్థ ప్రతినిధి ప్రత్తిపాటి అబెద్నెగో తెలిపారు. మొత్తం 22 మంది బెంగుళూరు వెళ్లి వచ్చామని, ఎంతో మంది వికలాంగుల కు ఉపయోగ పడే, ఈ మంచిపని కోసం, ప్రయాణం కొరకు స్థానికులు , కొయ్య వినోద్ ,కొయ్య వివేక్, చెల్లే శ్రీరాములు కుటుంబం, మాజీ ఎమ్మెల్యే టి.వి రామారావు, తాళ్లపూడి మానవతా సంస్థ జోడాలా వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు రాజశేఖర్, తాళ్లపూడి డిసిసిబి బ్యాంక్ సభ్యులు, ఇరిగేషన్ ఏ.ఈ సునీల్ తదితరులు సహాయం అందించారన్నారు. ప్రత్తిపాటి అబెద్నెగో, తో పాటు పాస్టర్ సుదీర్, గుమ్మడి వీర్రాజు, అనపర్తి రాజు, మెరిపే అఖిల్ మరియు సభ్యులు వున్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి గడప గడపకు

విశాలాంధ్ర - దేవరపల్లి: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే తలారి వెంకటరావు అన్నారు. దేవరపల్లి మండలం లక్ష్మీపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రతి గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలు సక్రమంగా అందుతున్నాయా లేదా అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందజేస్తున్న ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కె దక్కుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం ఏఎంసీ చైర్మన్ గన్నమణి జనార్దన్ రావు ఎంపీపీ కేవీకే దుర్గారావు వైస్ ఎంపీపీ సాది సుబ్బారావు గ్రామ సర్పంచ్ దోనెల్లి ధనలక్ష్మి మాజీ సర్పంచ్ దోనెల్లి జానకిరామ్ ఉప సర్పంచ్ కొడవలి భాస్కరరావు తాసిల్దార్ ఎం రామకృష్ణ ఎంపీడీవో కె ఉమామహేశ్వర శర్మ పంచాయతీ కార్యదర్శి కె రవికుమార్, మండల ఆర్ బి కే చైర్మన్ గడ రాంబాబు మేడిపోయిన గంగరాజు, మాధవరపు వెంకటేశ్వర్లు పార్టీ నాయకులు కార్యకర్తలు, శాఖల అధికారులు వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

మాంటిస్సోరిలో సంక్రాంతి వేడుకలు

విశాలాంధ్ర-తాళ్ళపూడి : తాళ్లపూడి మాంటిస్సోరీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు భారత దేశ సాంస్కృతి సంప్రదాయాలు ఎల్లప్పుడు గుర్తుకు తెచ్చే విధంగా కార్యక్రమాలు ప్రతి ఏటా నిర్వహిస్తుంటామని మాంటిస్సోరీ స్కూల్ కరస్పాండెంట్ అనీష్ తెలిపారు. సంక్రాంతి పండుగ ముఖ్య ఉద్దేశాన్ని రంగురంగుల ముగ్గులతో ప్రదర్శనలు చేశారు. స్కూల్ లో విద్యార్థులను నాలుగు గ్రూపులుగా ఏర్పాటు చేసి ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థులు పెట్టిన రంగురంగుల ముగ్గులు అందర్నీ ఆకట్టుకున్నాయి. విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు ను న్యాయనిర్ణేతలగా వారికి అవకాశం ఇచ్చారు. అనంతరం విజేతలకు బహుమతులను అందచేసారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన తాళ్లపూడి ఎస్సై పాఠశాలలో చేపట్టిన కార్యక్రమాలు చూసి అభినందించారు.

నిత్యావసర సరుకుల పంపిణీలో పారదర్శకత ఉండాలి

విశాలాంధ్ర - రాజమహేంద్రవరం : జిల్లాలో ప్రజా పంపిణీ ద్వారా జరిగే నిత్యావసర సరుకుల పంపిణీ జవాబుదారీ తనంతో కూడి ఉండాలని జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్ పేర్కొన్నారు. బుధవారం దేవరపల్లి మండలం దేవరపల్లి, బందపురం గ్రామాల్లో అధికారులతో కలసి క్షేత్ర స్థాయిలో పర్యటించి ఎమ్డియు యూనిట్ ను తనిఖీ చేసి, బయో డీజిల్ బంక్ స్థల పరిశీలన చేసి, అనంతరం జి.బి.హెచ్-జెబిఆర్ నమోదు, రీ సర్వే పనులు, హక్కు పత్రాల పంపిణీ పై విఆర్వో, సెక్రటరీలతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ కె. తేజ్ భరత్ మాట్లాడుతూ, ప్రజా పంపిణీ ద్వారా అందచేసే సరుకుల విషయంలో తూకం విషయంలో ఖచ్చితత్వం పాటించాలని అన్నారు. అనంతరం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రీ సర్వే పనులు, వైయస్ఆర్ జగనన్న భూ రక్షా , భూ హక్కు పత్రాలు పంపిణీ కి పై జేసీ గ్రామాల వారీగా సమీక్ష చేశారు. అనంతరం దేవరపల్లి లో పి వో ఎల్ ఆర్ పనులను పరిశీలించి , ఆయా పనులను వేగవంతం చేయాలని తేజ్ భరత్ ఆదేశించారు. ఈ పర్యటన లో జేసీ ఆర్డీవో ఎస్. మల్లి బాబు, తహశీల్దార్ మాదాసు రామకృష్ణ, విఆర్వోలు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జీ తెలుగులో సంక్రాంతి సంబరాలు

విశాలాంధ్ర-రాజమండ్రి : అద్భుతమైన సీరియల్స్ , సూపర్ హిట్ కార్యక్రమాలు, సినిమాలతో ఆకట్టుకునే జీ తెలుగులో ఈ సంక్రాంతి పండుగకు మరింత వినోదాన్ని అందిస్తూ జనవరి 14 వ తేదీ ఉదయం 9 గంటలకు సంక్రాంతి సంబరాలు మొదటి భాగం ప్రసారం కానున్నది. టీవీ స్టార్స్ లతో పాటు ఎనర్జిటిక్ యాంకర్లు రవి , శ్యామల తమ అద్భుతమైన యాంకరింగ్తో అలరించనున్నారు. ఆద్యంతం ఆకట్టుకునే కార్యక్రమాలు, జీ కుటుంబ సభ్యుల ఆటపాటలు ప్రేక్షకులను ఉర్రూతలూగించనున్నాయి. రెండో భాగం జనవరి 15 న సాయంత్రం 6 గంటలకు ప్రసారం అవుతుంది. సీతారామం ఫేమ్ మృణాల్ ఠాకూర్ సంక్రాంతి సంబరాలు ఈ రెండో భాగంలో పాల్గొంటారు. ఈ రెండు టీమ్లకు హరిత, అన్నపూర్ణమ్మ లీడర్లుగా వ్యవహరిస్తారు. ఈ రెండు టీమ్ల మధ్యే డ్యాన్స్ పర్ ఫార్మెన్సు, ఆటలు, కుండ పగులగొట్టడం, సంక్రాంతి ప్రత్యేక భోజనం వంటి కార్యక్రమాలతో జీ తెలుగు సంక్రాంతి సంబరాలు ప్రేక్షకులకు సరికొత్త ఆనందాన్ని అందిస్తాయనడంలో సందేహం లేదు.

రణస్థలంకు తరలిన యువత

విశాలాంధ్ర-ఉంగుటూరు : రంగస్థలంలో జరిగే యువశక్తి సభకు ఉంగుటూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ పత్సమట్ల ధర్మరాజు ఆధ్వర్యంలో జన సైనికులు బస్సుల్లోనూ కార్లలో తరలి వెళ్లారు. నిడమర్రు గణపవరం ఉంగుటూరు భీమడోలు మండలాల నుంచి యువత పవన్ కళ్యాణ్ సభకు బుధవారం ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు వీరమహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఈవీ9, కొత్త కేఏ4తో కియా ఆటో ఎక్స్ పో

విశాలాంధ్ర-రాజమండ్రి : దేశంలో అతి వేగంగా పెరుగుతున్న కారు తయారీదార్లలో ఒకటైన కియా ఇండియా, భవిష్యత్తు గురించి ఒక వీక్షణాన్ని చూపించింది. దీని ప్రకారం ప్రయాణం మరింత సుస్థిరంగా, కొత్తగా మరియు నిజంగా కనక్ట్ చేయబడి ఉంటుంది. బ్రాండ్ తన సరికొత్త-ఎలక్ట్రిక్ ఎస్ యూవీ కాన్సెప్ట్ - ద కియా కాన్సెప్ట్ ఈవీ9ను కూడా ఆటో ఎక్స్ పో 16వ ఎడిషన్ లో విడుదల చేసింది. సుస్థిరమైన ప్రయాణం పరిష్కారాలు అందించే సంస్థగా తన కలను తెలియచేసింది. ఒక ఆధునిక భవిష్యత్తును తీర్చిదిద్దుతూ, బ్రాండ్ కియా కేఏ4, లగ్జరీ ఆర్ వీని కూడా చూపించింది, ఇది ఆధునిక డిజైన్, ప్రపంచ స్థాయికి చెందిన భద్రత, నవ్యత,ఆధునిక డ్రైవ్ డైనమిక్స్ యొక్క సామర్థ్యాలను అందిస్తోంది. కంపెనీ ఈవీ సంబంధిత ఆర్ అండ్ డి, తయారీ,మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం భారతదేశంలో రూ. 2,000 కోట్ల పెట్టుబడిని కూడా ప్రకటించింది.బ్రాండ్ పర్పస్ బిల్ట్ వెహికిల్స్ (పీబీవీలు0 శ్రేణిలోకి ప్రవేశించడాన్ని కూడా బ్రాండ్ ప్రకటించింది.

విద్యార్థులకు పండుగల విశిష్టత తెలపాలి

విశాలాంధ్ర-అనపర్తి: సంక్రాంతి భారతదేశంలోని హిందూ పండుగల్లో అత్యంత ప్రాముఖ్యమైన పండుగని విద్యార్థులకు పండగల విశిష్టత, ఆచారాలు తెలిసే విధంగా విద్యార్థులతో కార్యక్రమాలు నిర్వహించడం హర్షించదగ్గ విషయమని ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు.బుధవారం స్థానిక జిబిఆర్ విద్యాసంస్థల ప్రాంగణంలో సంక్రాంతిని పురస్కరించుకుని జరిగిన భోగి మంటలు, చిన్నారుల సాంప్రదాయ నృత్యాలు, వేషధారణలు ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆదిలక్ష్మి దంపతులు తిలకించారు. అనాది నుండి వస్తున్న ఆచారాలు, సంప్రదాయాలు ప్రతి ఒక్కరు గౌరవించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రతాప్, జిబిఆర్ కళాశాల కరస్పాండెంట్, సెక్రటరీ తేతలి ఆదిరెడ్డి (కొండబాబు), ప్రిన్సిపల్ పిఆర్ఎల్ స్వామి, పూర్వపు ప్రిన్సిపాల్ గొలుగూరి జగన్నాథరెడ్డి, డి వి ఆర్ ఎ పాపిరెడ్డి, పిడి మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనకు చరమగీతం పాడాలి

విశాలాంధ్ర-గోపాలపురం : రాష్ట్రంలో నియంత రాక్షస పాలన కొనసాగుతోందని దానికి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధం కావాలని ఉభయగోదావరి జిల్లాల తెదేపా ఇన్చార్జి ప్రతిపాటి పుల్లారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ తెలిపారు. బుధవారం స్థానిక గోపాలపురంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం మండల పార్టీ అధ్యక్షుడు రంగల సత్యనారాయణ ఆధ్వర్యంలో తీన్మార్, చైనా తండా, పూలవర్షముల మధ్య అంగరంగ వైభవంగా దేవరపల్లి రోడ్డు లోని బంకు దగ్గర నుండి జరిగింది. ముందుగా గ్రామ కమిటీ అధ్యక్షుడు జేష్ట శ్రీధర్ ఇంటి వద్ద మహిళలు నాయకులకు హారతులు పట్టారు. అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు కార్యకర్తలను ఉద్దేశించి ప్రతిపాటి పుల్లారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రజా వ్యతిరేక విధానాలకు ప్రజలువిసుగు చెందారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొర్లపాటి రాము, కాట్రగడ్డ సురేష్, వడ్లమూడి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల్లో సృజనాత్మకత ప్రదర్శించేందుకు చిత్రకళ తోడ్పాటు

విశాలాంధ్ర-రాజమహేంద్రవరం : బుధవారం కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ను, జాయింట్ కలెక్టర్ లను మర్యాద పూర్వకంగా జిల్లా ఆర్ట్ & క్రాఫ్ట్ పిఈటీ అసోసియేషన్ సభ్యులు కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత, ఆర్ట్స్ & క్రాఫ్ట్స్ భోధకుల నైపుణ్యాన్ని అభినందించారు. ప్రతి ఏటా సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తదితర అధికారుల చిత్రాలు గీసి అందజేస్తారని అన్నారు. కలెక్టర్, జిల్లా జాయింట్ కలెక్టర్ ల చిత్రాలను గీసిన పెయింటింగ్ ఫోటో లను బహూకరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్, తూర్పు గోదావరి జిల్లా ఆర్ట్.క్రాఫ్ట్ పి. ఈ.టీ అసోసియేషన్ అధ్యక్షులు కె.రామ్మోహన్, జిల్లా ప్రెసిడెంట్ మిరప రాజు, స్టేట్ సెక్రటరీ కే.మల్లేశ్వరి, జిల్లా సెక్రటరీ ఎం.మోహిని, రాజమండ్రి డివిజన్ ప్రెసిడెంట్ పల్ల దుర్గాప్రసాద్, రూరల్ ప్రెసిడెంట్ ఐ. వినోద్ కుమార్, పి. ఈ.టీ.సీతారాం ఉన్నారు.

ఇంటర్మీడియట్ విద్యార్థినిలకు యూనిఫాం పంపిణీ

విశాలాంధ్ర - ఆత్రేయపురం : మండల కేంద్రంలోని ర్యాలీ గ్రామంలో ఉన్న రామకృష్ణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం సాంగ్ ఆఫ్ జాయ్ స్కూల్ కరస్పాండెంట్, ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యులు పియస్ఆర్ జయపాల్ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం చదువుచున్న 12 మంది విద్యార్థినిలకు 7 వేల రూపాయలు విలువగల యూనిఫారం అందచేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏస్ సుబ్బలక్ష్మి, కాంప్లెక్సు అధ్యక్షులు కోట సత్యనారాయణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి జె .రూపస్, కేవీవీ సూర్యనారా యణ, రామకృష్ణ, నాగజ్యోతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.